SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 126 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 26-07-2026

దేశాభివృద్ధికి కాంగ్రెస్, వామపక్షాల మోకాలడ్డు

❄'నీట్' నిర్వహణలో తలెత్తిన సమస్యను ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న యువతను రెచ్చగొడుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపించారు.

❄విశాఖలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

❄'ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథాన ముందుకు వెళుతుంటే, స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్, వామపక్ష పార్టీలు మోకాలడ్డుతున్నాయి.

'నీట్' నిర్వహణలో తలెత్తిన సమస్యను ప్రతిపక్ష పార్టీలు రాజకీయ మిగతా 2లో

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయొద్దు

⌘నీట్ వివాదంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

⌘వ్యక్తి పూజతోనే దేశం నాశనమైందని, తనను హీరో చేయొద్దని కోరిన అభిజీత్ దీప్కే

⌘ఇది తొలి వికెట్ మాత్రమే, విద్యా వ్యవస్థను మార్చే వరకు పోరాటం ఆగదన్న దీప్కే

నీట్ పరీక్షల లీకేజీ వివాదం చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తన పదవికి మిగతా 2లో

★రాజీనామా లేఖను ప్రధానికి పంపించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ పట్టుబట్టిన సంగతి తెలిసిందే.

★సీజేపీ ఉద్యమంతో ధర్మేంద్ర ప్రధాన్ దిగొచ్చారు. ఆయన రాజీనామాతో సీజేపీ పోరాటం ఫలించింది.

★నీట్ పేపర్ లీక్ అంశం వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.

★రాజీనామా లేఖను ప్రధానికి పంపించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ పట్టుబట్టిన సంగతి తెలిసిందే.

★సీజేపీ ఉద్యమంతో ధర్మేంద్ర ప్రధాన్ దిగొచ్చారు. ఆయన రాజీనామాతో సీజేపీ పోరాటం ఫలించింది.

★సీజేపీ విధించిన డెడ్‌లైన్‌లోపే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.

★ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామా లేఖలో కీలక వ్యాఖ్యలు చేశారు. '

★"భారత ప్రజాస్వామ్య శక్తిపై నాకు ఎప్పుడూ అచంచల విశ్వాసం ఉంది.

★దేశ యువత ఆశయాలు, కలలు, ఆకాంక్షల పట్ల నాకు అపార గౌరవం ఉంది.

"భారత ప్రజాస్వామ్య శక్తిపై నాకు ఎప్పుడూ

అచంచల విశ్వాసం ఉంది.

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

రాజీనామా లేఖను ప్రధానికి పంపించారు.

20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం

ఢిల్లీ: నీట్ పేపర్ లీక్ అంశం వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ప్రధానికి పంపించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ పట్టుబట్టిన సంగతి తెలిసిందే. సీజేపీ ఉద్యమంతో ధర్మేంద్ర ప్రధాన్ దిగొచ్చారు. ఆయన రాజీనామాతో సీజేపీ పోరాటం ఫలించింది. సీజేపీ విధించిన డెడ్‌లైన్‌లోపే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామా లేఖలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'యువశక్తే.. ఈ దేశ అసలైన శక్తి. యువత ఆకాంక్షలను మిగతా 2లో

జిల్లా ప్రయోజనాల కోసం ఢిల్లీ నుంచి

క్యాబినెట్ వరకు నిరంతర కృషి

నెరడి బ్యారేజీకి రూ.641కోట్లు

●వంశధారకు శాశ్వత జలభరోసా..

●అచ్చెన్న నాయకత్వానికి మరో మైలురాయి

●రూపకల్పన నుంచి పరిపాలన అనుమతుల వరకు ఇరిగేషన్ అధికారులతో అడుగడుగునా సమీక్షలు

ఉత్తరాంధ్ర సాగునీటి రంగ చరిత్రలోనే ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. వంశధార పరివాహక ప్రాంత రైతాంగం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నెరడి బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.641 కోట్లు మంజూరు చేయడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మిగతా 2లో

ప్రశ్నిస్తున్నారనే ప్రభుత్వం

బీసీ నాయకులను వేధిస్తోంది

బీసీల సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధం

●డీఎస్సీ అక్రమాలకు ద మంత్రి నారా లోకేష్‌దే బాధ్యత

●తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలి

●బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఎందుకివ్వలేదు?

●రాష్ట్రంలో బీసీల ప్రయోజనాలను ఈ ప్రభుత్వం ఎలా దెబ్బతీస్తోందో వివరించేందుకు మేం సమావేశం ఏర్పాటు చేస్తుంటే, టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీల ప్రయోజనాలను పూర్తిగా దెబ్బతీస్తోందని, బీసీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వం, మిగతా 2లో

ఇరాన్‌కు ఆయుధాలు ఇస్తే నష్టం మీకే..

●ఇరాన్‌కు ఆయుధాలు అమ్మొద్దని ట్రంప్ హెచ్చరిక

●జిన్‌పింగ్, పుతిన్ హామీలను నమ్ముతున్నానని వ్యాఖ్య

●ఇరాన్‌కు ఆయుధాలు ఇవ్వబోమని ఇద్దరూ చెప్పారన్న ట్రంప్

●ఉక్రెయిన్‌కు నేరుగా ఆయుధాలు అమ్మడం లేదని ట్రంప్ స్పష్టీకరణ

ఇరాన్‌కు చైనా, రష్యా ఎలాంటి ఆయుధాలు విక్రయించకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అలా చేస్తే అది ఆ రెండు దేశాల ప్రయోజనాలకు మిగతా 2లో

కీవ్‌పై భీకర దాడి..10 మంది మృతి

●ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా భీకర క్షిపణి దాడికి పాల్పడింది.

●ఘటనలో కనీసం 10 మంది చనిపోగా, మరో 100 మంది వరకు గాయపడ్డారు.

కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై శుక్రవారం రష్యా భీకర క్షిపణి దాడికి పాల్పడింది. ఘటనలో కనీసం 10 మంది చనిపోగా, మరో 100 మంది వరకు గాయపడ్డారు. మిగతా 2లో

పతనం మొదలైంది... వినాశనం తప్పదు

▸▸ఇకనైనా బాధ్యతగా పనిచేయాలని లేకపోతే ప్రజాగ్రహం తప్పదని బీజేపీ ప్రభుత్వానికి మాజీ మంత్రి రఘువీరారెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

▸▸కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై ఆయన స్పందించారు.

▸▸ధర్మేంద్ర రాజీనామా యువత విజయమని ప్రశంసించారు. ప్రజాస్వామ్య ఉద్యమాలకు కేంద్రం తలొగ్గిందని ఎద్దేవా చేశారు. మిగతా 2లో

➢గుంతకల్లు - బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం

➢రాయలసీమ, ఉత్తర కర్ణాటక, గోవా రాష్ట్రాల మధ్య పెరగనున్న రవాణా అనుసంధానం

➢తాను సచివాలయానికే పరిమితం కాకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యలోనే ఉంటానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

➢కర్నూలు జిల్లాలోని ఆస్పరిలో సీఎం చంద్రబాబు పర్యటించి 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు.

➢ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

➢పేదరికాన్ని నిర్మూలించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

నేను సచివాలయానికే పరిమితం కాను..

సామాన్యుడిలా ప్రజల్లో ఉంటా

జంక్ ఫుడ్ తింటున్నాం.. అనారోగ్య సమస్యలు వస్తున్నాయి

గుంతకల్లు - బళ్లారి రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

లక్షలాది మందికి ప్రయోజనం కలుగుతుంది

తాను సచివాలయానికే పరిమితం కాకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యలోనే ఉంటానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కర్నూలు జిల్లాలోని ఆస్పరిలో సీఎం చంద్రబాబు పర్యటించి 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మిగతా 2లో

'విద్యాశాఖ మంత్రిగా ఉండటం

అంత ఈజీ కాదు'

❖కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేసిన పరిణామంపై బీజేపీ ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

❖ఈ మేరకు ఆమె చేసిన ఒక సుధీర్ఘ ట్వీట్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లోనూ. సామాజిక మాధ్యమాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేసిన పరిణామంపై బీజేపీ ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షురాలు, మిగతా 2లో

ఇరాన్‌కు ఆయుధాలు ఇస్తే నష్టం మీకే..

మంచిది కాదని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం ఇరాన్‌కు ఆయా దేశాలు ఆయుధాలు అందించడం లేదని తాను నమ్ముతున్నట్లు తెలిపారు.ఇరాన్‌కు చైనా, రష్యా లక్ష్యాన్ని నిర్ధారించుకునే సమాచారాన్ని అందిస్తున్నాయన్న వార్తల నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మే నెలలో బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను కలిసినప్పుడు "ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరాన్‌కు ఆయుధాలు ఇవ్వం" అని ఆయన హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. తమ మధ్య ఉన్న సంబంధాల కారణంగా ఆ మాటను తాను విశ్వసిస్తున్నానన్నారు.ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్నప్పటికీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఇదే హామీ ఇచ్చారని ట్రంప్ వెల్లడించారు. తాను ఉక్రెయిన్‌కు నేరుగా ఆయుధాలు విక్రయించడం లేదని, నాటో దేశాలకు మాత్రమే అమ్ముతున్నానని చెప్పారు. అవి తర్వాత ఎలా పంపిణీ అవుతున్నాయో తనకు తెలియదని వ్యాఖ్యానించారు.తర్వాత మీడియాతో మాట్లాడిన ట్రంప్.. షీ జిన్‌పింగ్, పుతిన్ ఇద్దరూ ఇచ్చిన హామీలను తాను నమ్ముతున్నానని మరోసారి స్పష్టం చేశారు. తాను నిరాశ చెందేలా వారు వ్యవహరించరని భావిస్తున్నానని చెప్పారు. ప్రపంచంలోని ప్రధాన దేశాల నాయకులుగా వారిని గౌరవించాల్సిందేనని కూడా ట్రంప్ పేర్కొన్నారు.

కీవ్‌పై భీకర దాడి..10 మంది మృతి

సెంట్రల్ కీవ్‌కు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ప్రైవేట్ రక్షణ ఉత్పత్తిదారుల ప్రతినిధుల సమావేశంపై ఈ దాడి జరిగిందని అధికారులు తెలిపారు. దాడి తీవ్రతకు చుట్టుపక్కలున్న 27 ఇళ్లు, 44 వాహనాలు కూడా ధ్వంసమయ్యాయన్నారు. ఇతర వివరాలను తెలిపేందుకు నిరాకరించారు. ప్రభుత్వం కూడా దాడి మీడియా కవరేజీపై ఆంక్షలు విధించింది. కాగా, రష్యా దాడుల భయమున్న విషయం తెలిసీ ఆ ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేయడంపై ఉక్రెయిన్ ప్రాసిక్యూటర్ జనరల్ రుస్లాన్ క్రవ్‌చెంకో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై వేరుగా క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. ఇలా ఉండగా, సరిహద్దులకు 1,350 కిలోమీటర్ల దూరంలోని రష్యాలో ని కిరోవ్‌లో ఉన్న ఆయిల్ డిపోతోపాటు, మిలటరీ ప్లాంట్‌పైనా తాము డ్రోన్ దాడులు చేపట్టినట్లు జెలెన్‌స్కీ చెప్పారు. దాడిలో ఆరుగురు చనిపోగా, 26 మందికి గాయాలైనట్లు అధికారులు తెలిపారు. కాగా, రష్యాలోనే అతిపెద్ద ఆన్‌లైన్ రిటైలర్ వైల్డ్‌బెర్రీస్‌కు చెందిన సెయింట్‌పీటర్స్‌బర్గ్‌లోని గోదాముపై ఉక్రెయిన్ డ్రోన్ దాడికి పాల్పడింది. గోదాము నుంచి దట్టమైన పొగలు వెలువడుతున్న ఫొటోలు బయటకు వచ్చాయి. రష్యా క్షిపణి దాడులను తట్టుకునే గగనతల రక్షణ వ్యవస్థలను సమకూర్చుకునేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చర్యలను వేగవంతం చేశారు. గురువారం కీవ్‌లో జెలెన్‌స్కీని రేథియాన్ కంపెనీ ప్రతినిధి బృందం కలిసింది. ఉక్రెయిన్‌తో కలిసి పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను ఉత్పత్తి చేసేందుకు గల అవకాశాలపై వీరు చర్చించారు. రాడార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు, ఇంటర్‌సెప్టార్ క్షిపణులు ఈ వ్యవస్థల్లో ఉంటాయి. ప్రభుత్వ రంగంలో లేదా ప్రైవేట్ రంగంలో పేట్రియాట్ వ్య వస్థలను సమకూర్చుకునేందుకు తా ము సిద్ధంగా ఉన్నామంటూ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో ప్రకటించారు. అయితే, ఈ వ్యవహారం అంతసులువుగా కార్యాచరణలోకి వచ్చే అవకాశాలు లేవని నిపుణులు అంటున్నారు. ఉత్పత్తి దశకు చేరుకునేందుకు కొన్ని సంవత్సరాలు పడుతుందని చెబుతున్నారు.

దేశాభివృద్ధికి కాంగ్రెస్, వామపక్షాల మోకాలడ్డు

ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న యువతను రెచ్చగొడుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథాన ముందుకు వెళుతుంటే, స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్, వామపక్ష పార్టీలు మోకాలడ్డుతున్నాయి. యువత భవితను దృష్టిలో ఉంచుకొని విద్యా రంగంలో మోదీ ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చింది. ఆంధ్రలో 17 మెడికల్ కాలేజీలు, ఐఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, పెట్రోలియం యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలు ఏర్పాటు చేసింది. నీట్‌కు సంబంధించిన అక్రమాలపై దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతిపక్షాలు ఆందోళనలు చేయడం విచారకరం. నీట్‌ను సాకుగా చూపిం చి ప్రధాన మంత్రి, సుప్రీం కోర్టులపై వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. రాహుల్ గాంధీకి ధైర్యం ఉంటే కాంగ్రెస్ హయాంలో జరిగిన ప్రశ్నపత్రాల లీకేజీపై పార్లమెంటులో చర్చించాలి.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయొద్దు

రాజీనామా చేయగా, ఈ పరిణామంపై ఉద్యమానికి నాయకత్వం వహించిన 'కాక్రోజ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రంగా, భావోద్వేగంగా స్పందించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు తనను హీరోగా కీర్తించవద్దని, ఆ ఘనత తనది కాదని ఆయన స్పష్టం చేశారు."ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయకండి. దయచేసి ఆ తప్పు చేయొద్దు. ఒక వ్యక్తిని హీరోను చేయడం వల్లే ఈ దేశం నాశనమైంది. ఒక వ్యక్తిని రాజ్యాంగం కంటే, వ్యవస్థల కంటే గొప్పవాడిని చేశారు. సమస్య కంటే వ్యక్తిని గొప్పగా చూసినప్పుడు, ఆ వ్యక్తి దేశాన్ని నాశనం చేయక తప్పదు. కాబట్టి ఎవరూ నన్ను హీరోను చేయవద్దు. నినాదాలు చేయాలనుకుంటే 'భారత్ మాతా కీ జై', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదించండి" అని జంతర్ మంతర్ వద్ద గుమిగూడిన విద్యార్థులను ఉద్దేశించి దీప్కే అన్నారు.ప్రధాని మోదీని ఉద్దేశించి "సుబహ్ హో గయా మామూ" (మామా, తెల్లారింది) అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "ఇప్పుడు ప్రజాస్వామ్యానికి ఉదయం అయింది. దేశ ప్రజలు మేల్కొన్నారు. నేను చెప్పినట్లే ఇది తొలి వికెట్ మాత్రమే. ఇక్కడితో మేము ఆగబోము. ఇది కేవలం ఆరంభం మాత్రమే," అని ఆయన హెచ్చరించారు. ఈ విజయం సామాన్యుడిదని, వ్యవస్థ సృష్టించిన మురికి గుంట నుంచి బయటకు వచ్చిన 'బొద్దింకల' విజయమని అభివర్ణించారు. ఇది దేశ యువత, భవిష్యత్తు, భారతదేశ కలకు దక్కిన విజయమని పేర్కొన్నారు. ఇక, యువతను కాక్రోచ్ లంటూ వ్యాఖ్యానించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని దీప్కే అన్నారు. ఆయన వల్లే ఇవాళ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా సాధ్యమైందని వ్యాఖ్యానించారు.

పతనం మొదలైంది... వినాశనం తప్పదు

ఇకనైనా బాధ్యతగా పనిచేయాలని లేకపోతే ప్రజాగ్రహం తప్పదని బీజేపీ ప్రభుత్వానికి మాజీ మంత్రి రఘువీరారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై ఆయన స్పందించారు. ధర్మేంద్ర రాజీనామా యువత విజయమని ప్రశంసించారు. ప్రజాస్వామ్య ఉద్యమాలకు కేంద్రం తలొగ్గిందని ఎద్దేవా చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ వల్ల లక్షలాది మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందని చెప్పారు. ఈ ప్రభుత్వ అహంకారానికి పతనం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అని వ్యాఖ్యానించారు. బీజేపీ వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చేందుకే 152 నీట్ పేపర్ లీకులు అయ్యాయని తెలిపారు."పార్లమెంట్‌లోనూ నీట్ లీక్ పై చర్చ జరగాలి. ఈ లీకుల్లో బీజేపీ వాళ్ల ప్రమేయం ఉంది. అందుకే యువత భగ్గుమంది. పట్టువదలని విక్రమార్కుడిలా రాహుల్ గాంధీ పోరాటం చేశారు. బీజేపీ కొమ్ములను విరిచారు. రామ్ మందిరంలో దోపిడీ జరిగింది. నరేగాలో కూలీల కడుపు కొట్టారు. అన్ని సమస్యలపైనా దేశ ప్రజలు, యువత ఇదే విధంగా పోరాటం చేయాలి. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే మోడీ పెట్టుకున్నారు. మోడీ ప్రభుత్వానికి పతనం మొదలైంది. వినాశనం తప్పదు." అని రఘువీరారెడ్డి హెచ్చరించారు.

'విద్యాశాఖ మంత్రిగా ఉండటం అంత ఈజీ కాదు'

రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ మేరకు ఆమె చేసిన ఒక సుధీర్ఘ ట్వీట్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లోనూ. సామాజిక మాధ్యమాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేయడాన్ని తాము గౌరవిస్తున్నామని పురందేశ్వరి తెలిపారు. విద్యార్థి ఉద్యమాలు, ప్రజా జీవితంతో ఆయనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ఆమె గుర్తుచేశారు. రాజకీయ ప్రయాణంలో యువత ఆశలు, ఆకాంక్షలతో ఇంతటి సన్నిహిత సంబంధాన్ని కొనసాగించిన నాయకులు చాలా తక్కువ మంది ఉంటారని కొనియాడారు. భారత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆయన పదవీకాలంలో పూర్తి అంకితభావంతో పనిచేశారని, స్పష్టమైన లక్ష్యంతో విధులు నిర్వర్తించారనడంలో సందేహం లేదని పేర్కొన్నారు.అయితే, ఆమె తన ట్వీట్‌లో విద్యా వ్యవస్థ, నాయకత్వంపై ఆమె చేసిన కొన్ని కీలక వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. "విద్యా రంగంలో నాయకత్వం వహించడం ఎప్పుడూ అంత సులభం కాదు. లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలను కాపాడుతూ, పరస్పర విరుద్ధమైన డిమాండ్లను సమతుల్యం చేయడం అత్యంత అవసరం. ధర్మేంద్ర ప్రధాన్ ఈ బాధ్యతను పట్టుదలతో నిర్వహించారు. ఆయన ఈ దశ నుంచి నిష్క్రమిస్తున్న సమయంలో.. భారతదేశంలో విద్య యొక్క భవిష్యత్తుపై ఒక ముఖ్యమైన చర్చను మిగిల్చి వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ చర్చ మరింత ముమ్మరం కానుంది." అని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో భవిష్యత్తు సవాళ్లు, పరస్పర విరుద్ధమైన డిమాండ్ల గురించి పురందేశ్వరి ప్రస్తావించడం పెద్ద చర్చకు దారి తీస్తోంది. వచ్చే ధర్మేంద్ర ప్రధాన్ తర్వాత ఆ బాధ్యతలు చేపట్టే వారిని ఆలోచనలో పడేసేలా ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దేశంలో విద్యా రంగానికి రాబోయే రోజుల్లో ఎలాంటి దిశానిర్దేశం అవసరమనే దానిపై ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు తెరలేపాయి.

తెలుగు ప్రజలకు వైఎస్ జగన్ తొలి ఏకాదశి శుభాకాంక్షలు

ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్వదినాన్ని భక్తి, విశ్వాసాలతో ఆచరిస్తూ శ్రీ మహావిష్ణువు అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆకాంక్షించారు.ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా ఓ సందేశాన్ని విడుదల చేశారు. శ్రీ మహావిష్ణువు ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

తొలి ఏకాదశి ప్రాశస్త్యం

ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి, దేవశయనీ ఏకాదశిగా పిలుస్తారు. ఈ రోజున శ్రీ మహావిష్ణువును భక్తిశ్రద్ధలతో పూజించడం విశేష ఫలితాలను ఇస్తుందని భక్తుల విశ్వాసం. ఈ ఏకాదశి నుంచి చాతుర్మాస దీక్షలు ప్రారంభమవుతాయని పురాణాలు పేర్కొంటాయి. ఈ సమయంలో శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో యోగనిద్రలోకి వెళ్తారని, కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటారని నమ్మకం. అందుకే తొలి ఏకాదశిని వైష్ణవ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావిస్తారు.

"భారత ప్రజాస్వామ్య శక్తిపై నాకు ఎప్పుడూ అచంచల విశ్వాసం ఉంది.

గౌరవిస్తున్నా. యువత భవిష్యత్ కోసమే రాజీనామా చేశా. కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు బాధించాయి. నేను వ్యక్తిగత భేషజాలకు పోవడం లేదు. దేశ విద్రోహ శక్తులకు అవకాశం ఇవ్వకూడదు" అని పేర్కొన్నారు."భారత ప్రజాస్వామ్య శక్తిపై నాకు ఎప్పుడూ అచంచల విశ్వాసం ఉంది. దేశ యువత ఆశయాలు, కలలు, ఆకాంక్షల పట్ల నాకు అపార గౌరవం ఉంది. యువత కేవలం దేశ భవిష్యత్తు మాత్రమే కాదు.. వికసిత భారత నిర్మాణానికి వారే ప్రధాన శిల్పులు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలను చూసి నా మనసు తీవ్రంగా కలత చెందింది. ఇది నా వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదు. భారత యువశక్తే దేశానికి అసలైన బలం. దేశ యువతను అపోహలు, దుష్ప్రచారాల వలలో పడనివ్వకూడ దన్నదే నా సంకల్పం...జంతర్-మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా ఏర్పడిన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ ప్రయోజనాలకు వినియోగించ కోకుండా చూడాలి. దేశ ఐక్యత దెబ్బతినకూడదు. దేశంలోని ఒక్క విద్యార్థి భవిష్యత్తు కూడా న్యాయపరమైన చిక్కుల్లో పడకూడదు. విద్యార్థులు తమ సమయాన్ని చదువుకే కేటాయించి, కెరీర్ నిర్మాణంపై దృష్టి పెట్టాలి. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని నా రాజీనామా పత్రాన్ని ప్రధానికి పంపించాను...నరేంద్ర మోదీ మార్గదర్శనం, నాపై ఉంచిన విశ్వాసం, నిరంతర సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నా సహచర మంత్రులు, మంత్రిత్వ శాఖ అధికారులు, సిబ్బంది, నాతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. దేశసేవ నా జీవితంలో అత్యున్నత ప్రాధాన్యం. దానికి నేను ఎప్పటికీ అంకితభావంతో ఉంటాను" అని లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.

నీట్ పరీక్షల నిర్వహణలో అక్రమాలు, నిరసనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తన రాజీనామా లేఖను పంపినట్లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అధికారికంగా వెల్లడించారు. లేఖ ద్వారా ఆయన పరీక్షల నిర్వహణ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, రాజీనామా నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను దేశ ప్రజలకు సుదీర్ఘంగా వివరించారు.

లేఖలోని ముఖ్యాంశాలు

మే 3 నీట్ పరీక్ష, తక్షణ చర్యలు: మే 3, 2026న జరిగిన చీజుజు-ఖ+ పరీక్షలో అక్రమాలు జరిగినట్లు గుర్తించగానే ప్రభుత్వం తక్షణమే స్పందించిందని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. కేసును సీబీఐ విచారణకు అప్పగించి, పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించేందుకు తేదీలను ప్రకటించామని చెప్పారు. అంతేకాకుండా, వచ్చే ఏడాది నుంచి ఈ పరీక్షను కంప్యూటర్ ఆధారిత (జదీ - జశీఎజూబ్‌వతీ ఢీంవఽ ఽవర్) విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం

రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం, తల్లిదండ్రుల సహకారంతో జూన్ 21, 2026న 20 లక్షల మందికి పైగా విద్యార్థులకు పునఃపరీక్షను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. జులై 16న విడుదల చేసిన ఫలితాల్లో పేద వర్గాలకు చెందిన అనేక మంది ప్రతిభావంతులైన విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని లేఖలో పేర్కొన్నారు.

బాధ్యత నుంచి తప్పుకోలేదు

తొలి రోజు నుంచే ఈ ఘటనకు తానే పూర్తి బాధ్యత వహించానని, పరీక్షల మాఫియా కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి భవిష్యత్తు పాడవకుండా చూసేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

రాజీనామా నిర్ణయానికి అసలు కారణం

జంతర్-మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనలు, గత 10 రోజులుగా దేశంలో నెలకొన్న పరిస్థితులపై ధర్మేంద్ర ప్రధాన్ ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సమయం వృథా కాకూడదనే: విద్యార్థులు చట్టపరమైన చిక్కుల్లో పడకుండా, వారి విలువైన సమయాన్ని చదువు, కెరీర్‌పై మాత్రమే కేటాయించాలని ఆకాంక్షించారు.దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వకుండా: ఈ ఆందోళన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ స్వార్థానికి వాడుకోకూడదని, దేశ ఐక్యత దెబ్బతినకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.రాజకీయ భ్రమల్లోకి యువత వెళ్లకుండా: యువతను కొందరు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని లేఖలో పేర్కొన్నారు.

కృతజ్ఞతలు

నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగానికి సేవ చేసే అవకాశం లభించిందని, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశానికి సేవ చేయడం తన అదృష్టమని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. శ్రీ జగన్నాథుని ఆశీస్సులతో భవిష్యత్తులోనూ భారత్ మాత, ఒడిశా ప్రజలు, దేశ యువత ఆకాంక్షల్ని నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను ఎక్స్‌లో పోస్టు చేశారు. దాంట్లో ఏం రాశారంటే.. గత 10 రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలను తనను బాధకు గురిచేసినట్లు మంత్రి ప్రధాన్ పేర్కొన్నారు. ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు చెందిన విషయం కాదు అని అన్నారు. భారత యువశక్తియే ఈ దేశానికి అసలైన శక్తి అని అన్నారు. దేశ యువశక్తిని భ్రమలో పడకుండా చూస్తానన్నారు. ఇదే తన సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు.జంతర్ మంతర్ కానీ, ఇతర ప్రదేశాల్లో జరిగిన సంఘటనలతో దేశ విరోధ శక్తులు బలపడకుండా చూడాలన్నారు. దేశం ఐక్యతతో నిలవాలన్నారు. భారత విద్యార్థుల భవిష్యత్తు దేశ చట్టాలకు బంధీ కావొద్దన్నారు. మన పిల్లలు తమ మనసును చదువులపై పెట్టాలని, కెరీర్‌పై ఫోకస్ పెట్టాలని, ఈ విషయంపై ఆలోచనలు చేసి, తన రాజీనామాను ప్రధాని మోదీకి సమర్పించినట్లు మంత్రి ప్రధాన్ పేర్కొన్నారు.ప్రభు జగన్నాథుడి ఆశీస్సులతో భవిష్యత్తులో దేశమాత కోసం సేవ చేస్తానన్నారు. ఒడిశా ప్రజలు, దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చేం దుకు కృషి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మీదకు నాకు నమ్మకం ఉందని, యువత ఆకాంక్షలు, ఆశయాలను గౌరవిస్తున్నానన్నారు. యువత కేవలం భారత దేశ భవిష్యత్తు మాత్ర మే కాదు, వాళ్లు వికసిత భారత్‌కు కొత్త వాహకాలు అన్నారు. భవిష్య త్ నిర్మాతలు, శిల్పకారులు అని కూడా యువతే అని పేర్కొన్నారు.మే 3వ తేదీన జరిగిన పరీక్షలో అక్రమాలు జరిగినట్లు తెలియనే. ఆ కేసును సీబీఐకి అప్పగించామన్నారు. ఆ ఎగ్జామ్‌ను మళ్లీ షెడ్యూల్ చేశామన్నారు. 2027 నుంచి నీట్ యూజీ పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్షగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయి చినట్లు ప్రధాన్ తెలిపారు. సుమారు 20 లక్షల మంది రాసిన నీట్ పరీక్షను స్మూత్‌గా నిర్వహించడమే ప్రాధాన్యతగా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.

నేను సచివాలయానికే పరిమితం కాను.. సామాన్యుడిలా ప్రజల్లో ఉంటా

ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదరికాన్ని నిర్మూలించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉందని వ్యాఖ్యానించిన సీఎం.. వంటగదిని ఫార్మసీగా, ఆహారాన్ని ఔషధంగా మార్చుకుంటే ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం ఉండదని హితవు పలికారు. సాంకేతికతను జోడిస్తూ 'ఏఐ డాక్టర్' సేవలను అందుబాటులోకి తెచ్చి, ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజ్ చేస్తామని వెల్లడించారు. అలాగే భూ హక్కులకు భద్రత కల్పించేందుకు 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. కరవు పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆలోచించి పంటలు వేయాలని విజ్ఞప్తి చేస్తూనే, ఆలూరు ప్రాంతంలో తాగునీరు, రోడ్ల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రాయలసీమ సస్యశ్యామలానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించిన చంద్రబాబు, వేదవతి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని తరలిస్తామని హామీ ఇచ్చారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును, 2028 నాటికి రాయలసీమ స్టీల్ ఫ్యాక్టరీని పూర్తి చేస్తామని స్పష్టమైన గడువు విధించారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.కర్నూలు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, రాయలసీమ ప్రగతి, తీవ్రమవుతున్న ఆర్థిక, నీటి సంక్షోభాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు.రాయలసీమను 'రత్నాల సీమ'గా మారుస్తామని సీఎం ఆకాంక్షించారు. వేదవతి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి, హంద్రీ-నీవా నుంచి నీటిని లిఫ్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. జొన్నగిరి గోల్డ్ మైనింగ్‌తో దానికి 'స్వర్ణగిరి'గా పేరు మార్చామని, 2028 మార్చి నాటికి 'రాయలసీమ స్టీల్స్' అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పుట్టపర్తి కేంద్రంగా యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను తీసుకొస్తామని, అలాగే రాయలసీమను రూ. లక్ష కోట్లతో 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ ఏడాది పోలవరం పనులు పూర్తి చేసి, 2027 మార్చి నాటికి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు.ఇరాన్ యుద్ధ పరిణామాల వల్ల గ్యాస్, పెట్రోల్ సరఫరా తగ్గి రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం 51 శాతం తగ్గడం వల్ల భూగర్భ జలాలు దారుణంగా పడిపోయాయని చెప్పారు. అందుకే ఈ ఏడాది రైతులు వరి పంట వేయవద్దని, ఆరుతడి పంటలు, పండ్లు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు.ఆలూరు నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిపై సీఎం ఆరా తీశారు. నీటి సరఫరాలో ఆలూరు 18 శాతం వెనుకబడి ఉందని సభలో ప్రజలు చెప్పగా, సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. అలాగే.. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని కోరారు. దంపతులు కూడా ఒకే ఇంట్లో ఉంటూ ఫోన్లకే పరిమితం కావడం సరికాదన్నారు.

రాజకీయ విమర్శలు..

రాష్ట్రంలో ఒక దౌర్భాగ్య పార్టీ ఉందంటూ సీఎం మండిపడ్డారు. బాబాయిని గొడ్డలితో చంపి, ఆ నిందను తనపై వేసేందుకు ప్రయత్నించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో ఎవరు గొడ్డలి ఎత్తినా ఆ చేయి లేకుండా పోతుందని హెచ్చరించారు. తాము అందించే 'సూపర్ సిక్స్' పథకాలతో అభివృద్ధి, సంక్షేమం సమతులంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.గుంతకల్లు - బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ ప్రాంత మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిర్ణయం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఈ ప్రాజెక్టును ఆమోదించినందుకు ప్రధాని మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నూతన రైల్వే మార్గాల వల్ల తూర్పు, పశ్చిమ రైల్వే కారిడార్ మరింత బలోపేతం కావడంతో పాటు... రాయలసీమ, ఉత్తర కర్ణాటక, గోవా రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానం గణనీయంగా మెరుగుపడుతుంది. ప్రయాణికుల ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరకు రవాణా వేగవంతమై, ప్రస్తుతం ఉన్న మార్గాలపై రద్దీ తగ్గుతుంది. మొత్తం రూ.1,264 కోట్ల భారీ వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో దాదాపు రూ.600 కోట్లు కేవలం ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే ఖర్చు కానున్నాయి.ఈ రైలు మార్గాల ద్వారా పరిశ్రమలకు ఊతం లభించడమే కాకుండా కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది.

##

ముత్తుకూరు గేట్ సుందరీకరణకు మంత్రి నారాయణ ఆదేశం

నెల్లూరు టౌన్, జూలై 25, (సీమకిరణం న్యూస్) : నెల్లూరు నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దే దిశగా ముత్తుకూరు గేట్ సెంటర్‌లోని సర్వేపల్లి కాలువ వడ్డున ఉన్న స్థలాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. ఆ ప్రాంతాన్ని బ్యూటిఫికేషన్ ద్వారా సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వీఆర్‌సీ మైదానంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సంతపేటలోని ఆరణి కందప్ప మేస్త్రి సత్రంలో రూ.3.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్రం ఈఓ ఉషారాణి, పాలకమండలి చైర్మన్ మహేష్, కమిటీ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులకు ఐడీ కార్డులు అందజేసిన మంత్రి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరణి కందప్ప మేస్త్రీ వంటి మహనీయుడి పేరుతో నడుస్తున్న సత్రంలో ప్రజలకు ఉపయోగపడే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంతపేట రద్దీ ప్రాంతం కావడంతో ప్రతిరోజూ వేలాది మంది పాదచారులు, వ్యాపారులు, విద్యార్థులు, సెంట్ జోసెఫ్ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. గంటకు వెయ్యి లీటర్లు, రోజుకు ఐదువేల లీటర్ల వరకు శుద్ధి చేసిన తాగునీటిని అందించే ఈ ప్లాంట్ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని చెప్పారు. సమాజ సేవ లక్ష్యంగా ఆరణి కందప్ప మేస్త్రీ సత్రాన్ని ఏర్పాటు చేయడం ఆయన దాతృత్వానికి నిదర్శనమన్నారు. 1972లో దేవాదాయ శాఖలో విలీనమైన తర్వాత కూడా సత్రం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని, ప్రతి ఏడాది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.14 వేల కోట్లతో మంచినీటి ప్రాజెక్టులు, రూ.28 వేల కోట్లతో జలజీవన్ మిషన్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే రెండేళ్లలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందించడమే లక్ష్యమని, 2029 నాటికి జలజీవన్ మిషన్ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం, ధార్మిక సంస్థలు, సేవా సంస్థలు కలిసి పనిచేస్తే సమాజంలో మరింత మంచి మార్పు తీసుకురావచ్చని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, కమిషనర్ సందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, బీజేపీ నేత కర్నాటి ఆంజనేయరెడ్డి, జనసేన నేత దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, టీడీపీ నేతలు పుట్టా అజయ్, ధర్మవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు నుంచి సంజీవని

ప్రజారోగ్యం-ప్రజా సంక్షేమం-అభివృద్ధి కూటమి ప్రభుత్వ బాధ్యత

గొడ్డలి పార్టీ నేతలు పగటి వేషగాళ్లు - ఒక్క ఎకరాకు నీరివ్వలేదు... ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు

ఆస్పరిలో సంజీవని కార్యక్రమం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

కర్నూలు ప్రతినిధి/ఆలూరు, జూలై 25, (సీమకిరణం న్యూస్) : ప్రజారోగ్యం కోసమే సంజీవని పథకాన్ని అందిస్తున్నామని ఆగస్టు నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మీ ఆరోగ్యం... మీ చేతుల్లో ఉంటుందని... ప్రభుత్వం అందించే సంజీవని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం సాంకేతికతను జోడిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న సంజీవని ప్రాజెక్ట్ ప్రత్యేకతలను సీఎం చంద్రబాబు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విద్య, వైద్యం మీదే ప్రతి కుటుంబం అత్యధికంగా ఖర్చు చేస్తున్న పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే తీసుకునేలా సంజీవని ప్రాజెక్టును రూపొందించామని సీఎం తెలిపారు. ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు కానున్న ఈ కార్యక్రమంలో ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి.. కుటుంబ సభ్యులందరికీ ఆభా హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు మొత్తం ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు.

ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ ఇదే సంజీవని విధానం

ప్రజలు అనారోగ్యానికి గురైన తర్వాత చికిత్స ఇవ్వడమే కాదు.. వ్యాధులు రాక ముందే గుర్తించడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, అవసరమైనప్పుడు సమర్థవంతమైన వైద్యం అందించడమే సంజీవని లక్ష్యమని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 80 లక్షల మంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు వచ్చాయని.. అలాంటి పరిస్థితులను తగ్గించేందుకు ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు ఆరోగ్యం, బాలల ఆరోగ్య పరీక్షలు, 108 అత్యవసర సేవలు, 104 మొబైల్ మెడికల్ యూనిట్లు, ఈ-ఔషధి, ల్యాబ్ సేవలను ఒకే డిజిటల్ వ్యవస్థలోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్, డిజిటల్ నర్స్ సెంటర్లను సంజీవనిలో భాగం చేస్తామని సీఎం తెలిపారు. సంజీవని సిటిజన్ వెల్‌నెస్ యాప్ ద్వారా ప్రజలు వైద్యుల అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవడంతో పాటు తమ ఆరోగ్య రికార్డులను ఎప్పుడైనా పరిశీలించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేయడం ఒక్కటే సరిపోదని.. ప్రజల్లో కూడా ఆరోగ్య చైతన్యం పెరగాలని సీఎం సూచించారు. మంచి ఆహారం, యోగా, ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన కుటుంబం.. ఆరోగ్యవంతమైన గ్రామం.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

సంక్షేమం నుంచి సౌర విద్యుత్ వరకు.. ప్రతీ కుటుంబానికి అండగా ప్రభుత్వం

ప్రజారోగ్యంతో పాటు సంక్షేమానికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందిస్తూ పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని.. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20 వేల సాయం అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి మద్దతు, స్త్రీశక్తి ద్వారా మహిళల సాధికారత, దీపం-2.0 ద్వారా గ్యాస్ సబ్సిడీ, ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల్లో గందరగోళం సృష్టించి వివాదాలకు కారణమయ్యారని సీఎం విమర్శించారు. రీసర్వే ద్వారా అన్ని భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరుస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా 9వ తేదీన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామని.. వచ్చే ఏడాది మార్చి నాటికి రీసర్వే పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం చెప్పారు. హీరో మోటార్స్, ఎల్‌జీ, దాల్మియా వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని.. రూ.1 లక్ష కోట్ల ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను ఉద్యాన, పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కర్నూలు-బళ్లారి రైల్వే లైన్‌కు కేంద్రం ముందుకు రావడం సంతోషకరమన్నారు.

వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గిన నేపథ్యంలో రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జల ధార కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెంచే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడు ఏళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు. కర్నూలు జిల్లాలో రూ.1,768 కోట్లతో వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు పెట్టలేదని.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. ఒక్క ఎకరాకు కొత్తగా నీళ్లు ఇవ్వలేదని.. ఉద్యోగాలు కల్పించలేదని ఆరోపించారు. డ్రిప్ సబ్సిడీలు ఎత్తేసినవారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నం పెడుతుంటే గత పాలకులు సహించలేక పోయారని... గత పాలకులు రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను ధ్వంసం చేశారని గుర్తు చేశారు. గొడ్డలి పార్టీ నేతలను.. వారు చేసే మోసపూరిత రాజకీయాలను విశ్వసించ వద్దని ముఖ్యమంత్రి కోరారు.

పరదాలు కట్టడం లేదు... చెట్లు నరకడం లేదు

సంజీవని కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ అనంతరం అదే వేదిక మీద నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా అధికార యంత్రాంగం పనితీరును సమీక్షించారు. శాఖల మంచి పనితీరు కనపరిచిన అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పం తీసుకుని పనిచేస్తున్నామని క్షేత్ర స్థాయి వరకూ అంతా సమర్థంగా పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలమని అన్నారు. ఇప్పటి వరకు తాను 50 బహిరంగ సభల్లో ఇదే విధంగా అధికారులు, ఉద్యోగుల పనితీరును ప్రజలకు వివరించానని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధికార యంత్రాంగంతో ముఖ్యమంత్రి గ్రూప్ ఫొటో దిగారు. కర్నూలు జిల్లాలోని స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును అందజేశారు. ప్రసంగిస్తున్న సమయంలో వినతిపత్రాలు ఇచ్చేందుకు కొందరు ప్రయత్నించటంతో సభ ముగిసిన అనంతరం వాటిని తీసుకుంటానని సీఎం వారికి వివరించారు. తాను ప్రజలందరినీ కలుస్తానని.. గత పాలకుల లాగా పరదాలు కట్టుకుని తిరగటం లేదని, చెట్లను నరికించి సమావేశాలు పెట్టటం లేదని సీఎం వ్యాఖ్యానించారు. సీఎం అంటే సచివాలయంలో కూర్చునే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదని.. ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్ అని చెప్పారు. అందుకే ప్రతి నెలా ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటూ... వాటికి పరిష్కారంగా ప్రజా విధానాలు రూపొందిస్తున్నామని సీఎం వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, స్థానిక కూటమి పార్టీల నేతలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆస్పరి పీహెచ్‌సీని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

సంజీవని ప్రాజెక్టు అమలుపై సమీక్ష..

వైద్యులను అభినందించిన సీఎం



కర్నూలు ప్రతినిధి/ ఆస్పరి, జూలై 25, (సీమకిరణం న్యూస్) : ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అమలవుతున్న 'సంజీవని' ప్రాజెక్టు తీరును పరిశీలించి, వైద్యులు మరియు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో భాగంగా సంజీవని ప్రాజెక్టు ద్వారా అందుతున్న సేవలపై వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి, డిజిటల్ సాంకేతికత ద్వారా వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల అనుసంధానం, వ్యాధుల గుర్తింపు, ఆరోగ్య ఫాలోఅప్, కౌన్సెలింగ్, కుటుంబ సభ్యుల భాగస్వామ్యం వంటి అంశాలను పరిశీలించారు. సంజీవని అమలుకు ముందు, అమలు అనంతరం వచ్చిన మార్పుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్న సీఎం, వి - పాడ్ వ్యవస్థ ద్వారా స్పెషలిస్ట్ వైద్యుల సహకారంతో హైరిస్క్ గర్భిణికి పీహెచ్‌సీ నుంచే విజయవంతంగా ప్రసవం నిర్వహించిన విషయాన్ని తెలుసుకుని వైద్య బృందాన్ని అభినందించారు. అనంతరం పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న దంపతులతో మాట్లాడిన ముఖ్యమంత్రి, వారి చిన్నారులను ఆప్యాయంగా ఎత్తుకుని మహిళలకు గర్భధారణ సమయంలో అందుతున్న వైద్య సేవలు, హెల్త్ ఫాలోఅప్, వ్యాధుల ట్రాకింగ్, వైద్య పరీక్షల రిమైండర్లు, డిజిటల్ హెల్త్ రిపోర్టులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మహిళలు తమకు అందిన వైద్య సేవల గురించి సీఎంకు వివరించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ముఖ్యమంత్రి, సంజీవని ప్రాజెక్టును మరింత పటిష్టంగా అమలు చేసి ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం

కర్నూలు ప్రతినిధి/ఆలూరు, జూలై 25, (సీమకిరణం న్యూస్) : సంజీవని కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు ఆస్పరి మండల కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం మధ్యాహ్నం 01:27 గంటలకు ఆస్పరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్తా, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బి.టి. నాయుడు, డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అలాగే ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టీడీపీ జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, జోన్-5 ఇన్‌చార్జి పి. శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు బీజేపీ ఇన్‌చార్జి విట్ట రమేష్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి వెంకప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, బోయ కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

సీఐ వెంకటరామి రెడ్డి

ప్యాపిలి, జూలై 25 (సీమ కిరణం న్యూస్) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని సీఐ వెంకట రామి రెడ్డి అన్నారు. "పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు"అని ఆయన మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చెట్లు వర్షపాతం పెరగడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని కాపాడడానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రజలు, యువత, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటే అలవాటు పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డోన్ ఆర్టీసీ డిపో లో ప్రమాదరహిత వారోత్సవాలు

డోన్ టౌన్, జూలై 25,(సీమ కిరణం న్యూస్): డోన్ ఆర్టీసి డిపో గ్యారేజీ నందు ప్రమాదరహిత వారోత్సవాలు ఆర్టీసీ డిపో మేనేజర్ చలపతి అవగాహన సదస్సు నిర్వహించారు, స్థానిక డోన్ డిపోలో శనివారం ఉదయం ఆర్టీసీ డిపో మేనేజర్ యం వి చలపతి మాట్లాడుతూ మన డిపో గ్యారేజీ మెయిన్ గేట్ నందు ప్రమాదరహిత వారోత్సవాలు డ్రైవింగ్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు సురక్షిత పద్ధతులు కార్యక్రమం సందర్భంగా డిపో గ్యారేజ్ యం జి ప్రక్కన డోన్ డిపో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించాము, ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది కార్మికులకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాము ,ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు, అలాగే ప్రతి ఒక్క డ్రైవర్ రోడ్డు భద్రత సూచనలు పాటించాలని డ్రైవింగ్ చేయనప్పుడు రోడ్డు భద్రత నియమాల్ని పాటిస్తూ ప్రజల వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరేలా చూడాలని సూచించారు ఈ ప్రమాదాలు నివారణ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని డ్రైవింగ్ నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని తెలిపారు ఈ ప్రమాద రహిత వారోత్సవాలు 25.07.2026 నుండి 31.07.2026 వరకు జరుగుతాయి ,ఈ కార్యక్రమము లో ఆర్టీసీ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిస కాకూడదు ఎక్సైజ్ సి ఐ జఫరుల్ల

డోన్ టౌన్, జూలై 25,(సీమ కిరణం న్యూస్): సరిద్దులో ఉగ్రవాదం కంటే యువత మాదక ద్రవ్యాలకు బానిస బారిన పడటం అనేది దేశభద్రతకు భవిష్యత్తుకు పెద్ద విష వత్తుగా మారుతుందని, మాదక ద్రవ్యాలను అంతమొందించడం మన బాధ్యతని డాక్టర్ సల్మా ఖాతున్, ఎక్సైజ్ సి ఐ ఎన్ ఎండి జఫరుల్లా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్నేహితుల ఒత్తిడి వలన 60 నుంచి 70 మంది మద్యానికి బానిసలు అవుతున్నారని ఇలాంటి అలవాట్లు చేసే స్నేహితులు శత్రువులతో సమానం అని తెలిపారు. మద్యం,నాటు సారాయి,గంజాయి, గుట్కా లాంటి వ్యసనం వలన మనము ఆర్థికంగా ఆరోగ్యంగా చాలా వెనుకబడిపోతామని తెలిపారు. సమాజంలో మనల్ని చులకనగా చూస్తారు కాబట్టి వ్యసనపరులుగా మారకుండా చక్కటి కుటుంబ నేపథ్యంలో జీవితాలు గడపాలని అన్నారు.అదేవిధంగా మత్తుకు బానిస అయిన వారు ఎవరైనా ఉంటే వారిని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ద్వారా గుర్తించి వారికి సైకియాట్రిస్ట్ ల ద్వారా అవగాహన కల్పించి వారితో మద్యం ఇతర మత్తు పదార్థాలు లకు బానిస కాకుండా చూసుకుంటామని తెలియజేశారు. మత్తు పానీయాల వల్ల కుటుంబ వ్యవస్థ, శారీరక, ఆర్థికంగా వెనుకబడిపోయి మన ఇంటి చుట్టూ ఉన్నవారుమన పిల్లలు మనలను విసిగించుకునేలా ఉండకుండా చక్కటి ఆరోగ్యంతో అహ్లాదకరంగా మెలగావలెనని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో హాజరైన వ్యసనపరులకు కొంతమంది మేము మా మత్తు పానీయాలకు దూరంగా ఉండి మా కుటుంబాన్ని మా పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటామని తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు సోమశేఖర్, దౌలత్ ఖాన్, సిబ్బంది సుధాకర్ రెడ్డి, జి శేషన్న, ఉమాకాంత్ రెడ్డి, చిన్న కృష్ణ, శివక తదితరులు పాల్గొన్నారు.

వర్షాభివృద్ధి-లోకక్షేమం కోసం తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

వర్షాలు, ప్రజా శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు- శివ జీవైక్య మఠంలో యజ్ఞాలు

వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

కర్నూలు ప్రతినిధి , జూలై 25, (సీమకిరణం న్యూస్): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా పెద్దటేకూర్ గ్రామ సమీపంలోని పుణ్యక్షేత్రం శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి దేవస్థానం మరియు శివ జీవైక్య మఠంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మఠాధిపతి ఎల్లప్ప స్వామి ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని స్ఫటిక శివాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీ నృసింహ పాశుపత రుద్ర హోమం నిర్వహించి, భగవద్గీత పారాయణం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని సంకల్పిస్తూ వైద్యం రామనాయుడు, బడింటి వెంకటేశ్వర్లు, వెంగళరెడ్డి ఆధ్వర్యంలో విరాట పర్వ పారాయణం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరైన భక్తులకు శివ జీవైక్య మఠం ఆధ్వర్యంలో ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు

నెల్లూరు టౌన్, జూలై 25, (సీమకిరణం న్యూస్) : ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను మరింత సులభతరంగా, వేగవంతంగా పారదర్శకంగా అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు (=ాజలు) ఏర్పాటు చేయనుందని జిల్లా రిజిస్టర్ రవి జోసెఫ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కేంద్రాలు పాస్పోర్ట్ సేవా కేంద్రాల తరహాలో పనిచేస్తూ, ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించిన సేవలను ఒకేచోట అందించనున్నాయిఅన్నారు. ఆస్తుల కొనుగోలు, విక్రయాలు చేపట్టే వారు ముందుగా ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ఫీజులు, స్టాంపు డ్యూటీ స్వీకరణ, ఆస్తి వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి అన్నారు. పత్రాల తయారీ నుంచి దరఖాస్తు ప్రక్రియ వరకు అవసరమైన అన్ని విధాల సహాయాన్ని ఈ కేంద్రాలు అందిస్తాయన్నారు. చట్టపరమైన, నిర్ణయాత్మకమైన అన

మొక్కల పెంపకంతో హరితహారం

లక్ష్యం ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి

వెల్దుర్తి గురుకులంలో మొక్కలు నాటిన ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి

కర్నూలు ప్రతినిధి, జూలై 25, (సీమకిరణం న్యూస్): పర్యావరణ పరిరక్షణ, హరితహారం లక్ష్యంగా వెల్దుర్తి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మండలంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే ఇంటి పైకప్పు వర్షపు నీటి సేకరణ నిర్మాణం మరియు యు హెచ్ డి (అధిక సాంద్రత కలిగిన) మొక్కల పెంపకం పనులను కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన, పాఠశాల చైర్మన్ బాబురావు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు సమృద్ధిగా కురవాలని నార్లాపురంలో ప్రత్యేక పూజలు

కర్నూలు ప్రతినిధి, జూలై 25, (సీమకిరణం న్యూస్): వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని నార్లాపురం గ్రామంలో శనివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి మరియు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు నిర్వహించి వర్షదేవుని అనుగ్రహం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ సమీపంలోని రాములబండ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి స్వామివారి చిత్రపటాన్ని ఎద్దుల బండిపై ప్రతిష్ఠించి గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది.

నేను మాసపోగు ఈశ్వరయ్య, తండ్రి వెంకటేశ్వర్లు, అల్లుగుండు గ్రామ నివాసిని. 05-07-2026న అల్లుగుండు నుండి వెల్దుర్తికి రీ-సర్వే పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, మార్గమధ్యంలో డాక్యుమెంట్ నం. 2670/2009, కోడుమూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు చేయబడిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తప్పిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల 9440912389 నంబర్‌కు సంప్రదించి అందజేయవలసిందిగా వినమ్రంగా కోరుచున్నాను.

ఇట్లు, మాసపోగు ఈశ్వరయ్య S/o వెంకటేశ్వర్లు అల్లుగుండు గ్రామం. వెల్దుర్తి మండలం. కర్నూలు జిల్లా.

మంత్రి సత్యకుమార్ నిరాడంబరతకు నిదర్శనం

అధికారులు, సిబ్బందితో కలిసిమెలిసి గ్రూప్ ఫొటో..

అందరినీ ఆకట్టుకున్న మంత్రి వ్యవహారశైలి

కర్నూలు ప్రతినిధి/ఆస్పరి, జూలై 25, (సీమకిరణం న్యూస్): మంత్రి వస్తున్నారంటే ప్రొటోకాల్, హడావుడి, భద్రతా ఏర్పాట్లు, దూరంగా నిలబడే అధికారులు, సిబ్బంది వంటి దృశ్యాలే సాధారణంగా కనిపిస్తాయి. అయితే వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వ్యవహారశైలి మాత్రం ఇందుకు భిన్నంగా నిలిచింది. ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం అధికారులు, ఉద్యోగులు జ్ఞాపకార్థంగా గ్రూప్ ఫొటో దిగేందుకు ముందుకొచ్చారు. ప్రత్యేక ఏర్పాట్లు చేయించకుండా, ఎలాంటి హడావుడి లేకుండా వారిలో ఒకరిగా నిలబడి అందరితో కలిసి మంత్రి ఫొటో దిగడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. మంత్రి హోదాలో ఉన్నప్పటికీ పదవికి తగిన ఆర్భాటం, భేషజాలు ప్రదర్శించకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించడం, సిబ్బందితో కలిసిమెలిసి ఉండడం ఆయన నిరాడంబర వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించిందని అధికారులు, ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. నిరాడంబరత, అందుబాటులో ఉండే స్వభావమే మంత్రి సత్యకుమార్ ప్రత్యేకతగా నిలుస్తోందని, అదే అధికారులతో, ఉద్యోగులతో ఆయనకు సాన్నిహిత్యాన్ని మరింత పెంచుతోందని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పేర్కొన్నారు.

శాస్త్రవేత్తల అపురూప సృష్టి.. మునగాకుతో

ఆవుకు సూపర్ ఫుడ్.. కిలో రూ. 2 కే దాణా

మునగాకు మనుషులకు సంజీవని అని అంటారు. ఎందుకంటే 300 లకు పైగా వ్యాధులను నయం చేసే శక్తి ఈ మునగాకులో ఉందని పరిశోధనలలో తేలింది. అయితే ఇప్పుడు ఈ మునగాకుతో చేసే ఆహారం ఆవులకు కూడా సూపర్ అని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు మునగ ఆకులతో ఒక ఫార్ములాను తయారు చేశారు. దీనిని ఆవులకు తినిపించినప్పుడు అద్భుతమైన ఫలితం వచ్చింది. ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు పశువులను ఆరోగ్యంగా ఉంచి.. పాల ఉత్పత్తిని అద్భుతంగా పెంచే దేశీ ఫార్ములాను అభివృద్ధి చేశారు. ఈ ఫార్ములా ప్రత్యేకత ఏమిటంటే ఖరీదైన సప్లిమెంట్ ఆధారంగా తయారు చేసింది కాదు. భారతీయులు అద్భుతమైన ఔషధగుణాలు ఉన్న మొక్క మునగ అని భావిస్తారో దానిని నుంచి తయారు చేశారు. మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని తయారు చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. మునగాకుతో చేసిన పొడిని పశువులు తినే ఆహారంలో చేర్చినప్పుడు ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పాల ఉత్పత్తి 20 నుంచి 25 శాతం పెరిగింది. అలాగే ఆవుల శరీరంలో ప్రోటీన్, జింక్, ఫైబర్ పరిమాణంలో గణనీయమైన పెరుగుదల కనిపించిందని చెప్పారు. ఈ స్వదేశీ ఫార్ములు అతిపెద్ద లక్షణం దీని ధర. మన దేశంలో సాధారణంగా పశువుల దాణా కిలోకు 10 నుంచి 15 రూపాయలు ఖర్చవుతుంది. అయితే ఇప్పుడు ఈ మునగ ఆకుతో పశువులకు దాణా కిలోకు కేవలం 2 రూపాయల ఖర్చుతోనే తయారు చేయవచ్చు. ఇలా ఖర్చు తక్కువ కావడం వలన పాల ఉత్పత్తిదారులకు లాభదాయకంగా ఉండటమే కాదు..ఆర్థికంగా కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

అన్ని సీజన్లకు అనువైన రెడీమేడ్ ఫీడ్

మునగాకుని ఇప్పటివరకు ఆకు కూరలు లేదా ఔషధంగా మాత్రమే భావించేవారు. అయితే ఇక నుంచి ఇది పశుగ్రాసానికి సూపర్‌ఫుడ్‌గా మారింది. శాస్త్రవేత్తల ప్రకారం దీని ఆకులలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి, అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం, పాలు, గుడ్ల కంటే ఎక్కువ మొత్తంలో ప్రోటీన్ ఉన్నాయి. ఈ మునగాకులో దాదాపు 21.53 శాతం ముడి ప్రోటీన్, 24.07 శాతం యాసిడ్ డిటర్జెంట్ ఫైబర్ మరియు 17.55 శాతం న్యూట్రల్ డిటర్జెంట్ ఫైబర్ ఉన్నాయి. దీనికి ఉన్న మరొక గొప్ప గుణం ఏమిటంటే.. ఈ మునగ చెట్టు కరువు పరిస్థితులలో కూడా సులభంగా పెరుగుతుంది. తక్కువ నీరు ఉన్న భూమిలో కూడా ఈ మొక్కను పెంచవచ్చు. కోసిన వెంటనే ఆకులు పెరగడం మొదలు మునగ చెట్లను 50-50 లేదా 30-30 సెం.మీ దూరంలో నాటితే.. తక్కువ సమయంలోనే సమృద్ధిగా ఆకులు దిగుబడి వస్తుందని, ఎండిన తర్వాత ఆ ఆకులను ఆహారంగా మార్చవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. బుందేల్‌ఖండ్ ఆర్థిక వ్యవస్థలో పాల ఆధారిత మార్పు తీసుకురావడానికి ఈ ఆవిష్కరణను ఆచరణలో పెట్టమని ఇప్పుడు శాస్త్రవేత్తలు పశువుల పెంపకందారులను ప్రోత్సహిస్తున్నారు. ఝాన్సీ నుంచి ప్రారంభమైన ఈ ప్రయోగం ఇప్పుడు మొత్తం దేశానికి కొత్త ఆశాకిరణంగా ఉద్భవిస్తోంది.

భారత రైల్వే కీలక నిర్ణయం.. ఇప్పుడు రైళ్లలో కూడా బ్లాక్ బాక్స్ ఏర్పాటు!

భారత రైల్వే ప్రయాణికుల కోసం కొత్త కొత్త సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ మధ్య కాలంలో రైలు ప్రమాదాలు కూడా పెరిగిపోతున్నాయి. ప్రమాదాలను అరికట్టేందుకు రైల్వే చర్యలు చేపడుతూనే ఉంది. ఇప్పుడు రైళ్లలో బ్లాక్ బాక్స్‌ను ఏర్పాటు చేయనుంది. ఇది సాధారణంగా విమానాల్లో మాత్రమే ఉంటుంది. కానీ ఇప్పుడు రైళ్లలో ఏర్పాటు చేసేందుకు.. బ్లాక్ బాక్స్.. దీని చాలా సార్లు వినే ఉంటారు. దీనిని విమానాలలో ఏర్పాటు చేస్తారు. బ్లాక్ బాక్స్‌లో పైలట్ మాట్లాడిన మాటలు పూర్తిగా రికార్డు అవుతాయి. దీని వల్ల ప్రమాదం జరిగేందుకు కారణాలను తెలుసుకోవచ్చు. విమానాల మాదిరిగానే ఇప్పుడు ప్రతి రైలులోనూ బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయనుంది రైల్వే. ఈ బ్లాక్ బాక్స్ రైలు ఇంజిన్‌లో అమర్చుతారు. లోకో పైలట్ ప్రతి కార్యాచరణ దానిలో రికార్డ్ అవుతుంది. సంభాషణ ఆడియో-వీడియో రికార్డింగ్ ఉంటుంది. ప్రస్తుతం వందే భారత్ రైళ్లలో బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేశారు. కొత్త రైళ్ల ఇంజిన్లలో బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయడానికి టెండర్లు కూడా జారీ చేశారు. అంటే బనారస్ లోకో వర్క్స్ ఈ టెండర్లను జారీ చేసింది. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి రవాణా చేయడానికి రైల్వేల భారీ నెట్‌వర్క్ పనిచేస్తుంది. అటువంటి పరిస్థితిలో ప్రమాదాలకు కారణాన్ని కనుగొనడంలో, వాటిని నివారించడంలో బ్లాక్ బాక్స్ వంటి సాంకేతికత చాలా సహాయపడుతుంది. హై స్పీడ్ రైళ్ల ఆపరేషన్ కారణంగా దీని అవసరం మరింతగా అనుభూతి చెందుతోంది. రైలు ప్రమాదాలను నివారించడానికి రైల్వేలు ఈ చర్య తీసుకోబోతున్నాయి. విమానాల మాదిరిగానే సుదూర రైళ్ల ఇంజిన్లలో 'బ్లాక్ బాక్స్ ' ఏర్పాటు చేయనున్నారు. లోకో పైలట్ క్యాబిన్, స్థానిక రైళ్ల మోటార్‌మ్యాన్ క్యాబిన్‌లను క్రూ వాయిస్ అండ్ వీడియో రికార్డింగ్ సిస్టమ్‌తో అమర్చనున్నారు. దీనితో పాటు బోగీ వెలుపల ఆడియో విజువల్ టెక్నాలజీని ఏర్పాటు చేస్తారు . లోకో పైలట్ క్యాబిన్‌లో కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాల ద్వారా లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ పర్యవేక్షిస్తారు. ఇవన్నీ వ్యవస్థలో నమోదు అవుతాయి. అలాగే విమాన ప్రమాదంలో బ్లాక్ బాక్స్ సహాయపడినట్లే ఈ వ్యవస్థ ఏదైనా ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితిలో రైల్వేలకు సహాయపడుతుంది. ఈ సాంకేతికత సహాయంతో రైలు ప్రమాదం జరిగినప్పుడు అసలు కారణాన్ని కనుగొనవచ్చు.

కస్టమర్లకు అలర్ట్.. ఆగస్ట్‌లో 15 రోజులు బ్యాంకులు బంద్.. ఏయే రోజుల్లో అంటే..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను విడుదల చేస్తుంటుంది. ఆగస్ట్ నెలలో బ్యాంకులకు 15 రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఆగస్ట్ నెల ముగిసే వరకు ఏయే రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నాయో తెలుసుకుందాం.. చాలా మందికి ప్రతి రోజు బ్యాంకు నిమిత్తం పనులు ఉంటాయి. అలాంటి వారు నెలలో ఏయే రోజుల్లో బ్యాంకులు మూసి ఉంటాయోనన్న విషయాన్ని ముందస్తుగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకుంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఆగస్టు నెలలో బ్యాంకులకు చాలా రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఏకంగా నెలలో సగం రోజులు బ్యాంకులు మూసి ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను విడుదల చేస్తుంటుంది. ఆగస్ట్ నెలలో బ్యాంకులకు 15 రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఆగస్ట్ నెల ముగిసే వరకు ఏయే రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నాయో తెలుసుకుందాం.

ఆగస్టు 3, ఆదివారం: దేశ వ్యాప్తంగా సాధారణ సెలవు ఉంటుంది.

ఆగస్టు 8, శుక్రవారం: సిక్కిం, ఒడిశా ప్రాంతాల్లో సెలవు (గిరిజన పండుగ.. టెండాంగ్‌లో రమ్ ఫండ్)

ఆగస్టు 9, శనివారం: రెండో శనివారం సాధారణ సెలవు, అలాగే రక్షా బంధన్ పండుగ

ఆగస్టు 10, ఆదివారం: దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

ఆగస్టు 13, బుధవారం: మణిపూర్‌లో రాష్ట్ర స్థాయి పండుగ (దేశ భక్తి దివస్)

ఆగస్టు 15, శుక్రవారం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు సెలవు

ఆగస్టు 16, శనివారం: జన్మాష్టమి, ఇంకా పార్సీ నూతన సంవత్సర సెలవు

ఆగస్టు 17, ఆదివారం: సాధారణ సెలవు

ఆగస్టు 19, మంగళవారం: త్రిపురలో సెలవు (మహారాజా బీర్ బిక్రమ్ కిషోర్ మాణిక్య బహదూర్ జన్మదినం)

ఆగస్టు 23, శనివారం: నాలుగో శనివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

ఆగస్టు 24, ఆదివారం: దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు

ఆగస్టు 25, సోమవారం: అసోంలో బ్యాంకులకు సెలవు (శ్రీమంత శంకరదేవుని తిరుభావ తిథి)

ఆగస్టు 27, బుధవారం: గణేష్ చతుర్థి సందర్భంగా ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, గుజరాత్, గోవా, తమిళనాడు, మహారాష్ట్రలో బ్యాంకులకు సెలవు

ఆగస్టు 28, గురువారం: నువాఖై, గణేష్ చతుర్థి సందర్భంగా గోవా, ఒడిశా ప్రాంతాల్లో సెలవు

ఆగస్టు 31, ఆదివారం: సాధారణంగా దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.

అయితే ఈ బ్యాంకు సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించకపోవచ్చు. ఆయా రాష్ట్రాల పండగలు, ఇతర కార్యక్రమాలను బట్టి ఉంటాయి. బ్యాంకులకు సెలవు ఉన్న రోజుల్లో ఆన్‌లైన్ సేవలు యధావిధిగా కొనసాగుతాయి. ఇందులో ఎలాంటి ఆటంకం ఉండదు. ఏటీఎంలు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఇతర ఆన్‌లైన్ లావాదేవీలు కొనసాగుతాయి.

త్వరలోనే పతంజలి ఆయుర్వేద ఆస్పత్రిలో చికిత్స ప్రారంభం!

ఎయిమ్స్, టాటా క్యాన్సర్ సహకారంతో..

పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీ సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఆయుర్వేదం, ఆధునిక వైద్యాల సమన్వయాన్ని లక్ష్యంగా చేసుకుని గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. 300 మందికి పైగా నిపుణులు పాల్గొని, ఆధారాల ఆధారిత వైద్యం, సమగ్ర వైద్యంపై చర్చించారు. పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం ఏకీకరణ, సమన్వయం లక్ష్యంతో ప్రపంచ వేదికను అందించడానికి ఈ సమావేశం నిర్వహించారు. 16 రాష్ట్రాలకు చెందిన సుమారు 200 విద్యా సంస్థల నుండి 300 మందికి పైగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లో ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ఉన్నత వైద్య, విద్యా సంస్థల నుండి వైద్య నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, ఆరోగ్య సాంకేతిక నిపుణులు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పూజ్య స్వామి రామ్‌దేవ్ మహారాజ్ పెద్ద ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, త్వరలో పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో టాటా క్యాన్సర్ హాస్పిటల్, సర్ గంగా రామ్ హాస్పిటల్ సహకారంతో ఆధునిక పద్ధతులను ఉపయోగించి ప్రపంచ స్థాయి చికిత్సను తక్కువ ఖర్చుతో అందించనున్నట్లు ఆయన అన్నారు. ప్రారంభ సెషన్‌లో యోగా రిషి స్వామి రామ్‌దేవ్, పతంజలి విశ్వవిద్యాలయం, ఆయుర్వేద శిరోమణి ఆచార్య బాలకృష్ణ వైస్ ఛాన్సలర్ ఆయుర్వేద అవతారన్, ఇంటిగ్రేటెడ్ పతి, సదస్సు, సారాంశ బుక్‌లెట్‌తో సహా అతిథులు మూడు ముఖ్యమైన పుస్తకాలను కూడా విడుదల చేశారు.

ఈ సందర్భంగా విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రోపర్, పతంజలి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బాలకృష్ణ నుండి డాక్టర్ శ్రేయ, డాక్టర్ రాధిక, డాక్టర్ ముఖేష్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఆధారాల ఆధారిత వైద్యంతో పాటు ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, వైద్య శాస్త్రం డబ్బు సంపాదించడానికి కాదు, ప్రజా సంక్షేమం కోసం ఉండాలని స్వామి రామ్‌దేవ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 9 వైద్య విధానాల గురించి ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ, ఆయుర్వేదం దాని సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిందని, ఇతర వ్యవస్థలు వాటి నిర్దిష్ట ప్రదేశాలు లేదా సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందాయని అన్నారు. మహర్షి చరక్, ఆచార్య సుశ్రుత కాలం గురించి శాస్త్రీయ ఆధారాలు, భౌగోళిక, పర్యావరణ ఆధారాలను కూడా ఆయన వివరంగా వివరించారు. పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో ఆధునిక వైద్య వ్యవస్థ ద్వారా తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి చికిత్స అందించబడుతుందని, వైద్యం పేరుతో కుట్ర, దోపిడీని అంతం చేయడానికి కృషి జరుగుతుందని ఆయన అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ బరే?డి, డాక్టర్ విపిన్ కుమార్ జనరల్ సెక్రటరీ ఇంటిగ్రేటెడ్ ఆయుష్ కౌన్సిల్, డాక్టర్ సునీల్ అహుజా, పద్మశ్రీ డాక్టర్ బిఎన్ గంగాధర్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్, డాక్టర్ విశాల్ మాగో ప్రొఫెసర్, బర్న్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి ఎయిమ్స్ రిషికేశ్ కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఆయుష్ కార్యక్రమం, మొదటి సెషన్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ బిఎన్ గంగాధర్, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఒడిశా ప్రభుత్వ సాధికార కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ డి గోపాల్ సి నందా అధ్యక్షతన ప్రారంభమైంది.

ఇందులో పంజాబ్‌లోని హెూషియార్‌పూర్‌లోని గురు రవిదాస్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వైద్య రాకేష్ శర్మ, ఎయిమ్స్ రిషికేశ్‌లోని ఇఎన్‌టి విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ మను మల్హోత్రా, కోల్‌కతాలోని జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ ప్రొఫెసర్ పులక్ ముఖర్జీ తమ పరిశోధనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం రెండవ సెషన్‌లో, ఎయిమ్స్ రిషికేశ్‌లోని జెరోంటాలజీ విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ మీనాక్షి ధర్, పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ ఫిజియోథెరపీ విభాగం పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్య డీన్ డిసిబి ధన్‌రాజ్ అనే ఇద్దరు వక్తలు మూడు వ్యాధుల నిర్ధారణపై తమ పరిశోధనలను ప్రదర్శించారు, అవి సిఓపిడి. దీని తరువాత, జైపూర్‌లోని డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ప్రొఫెసర్ పి.హేమంత కుమార్, పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ సర్జరీ విభాగం ప్రొఫెసర్ సచిన్ గుప్తా ఫిస్టులా నిర్ధారణపై తమ పరిశోధనలను ప్రదర్శించారు. అదే క్రమంలో పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ ప్రొఫెసర్ హెల్త్ సర్కిల్, యోగా విభాగం డాక్టర్ రామన్ సంత్రా, డాక్టర్ ధీరజ్ కుమార్ త్యాగి, ఎయిమ్స్ రిషికేశ్ వైద్య విభాగం డాక్టర్ మోనికా పఠానియా వ్యాధి నివారణ పద్ధతులపై తమ పరిశోధనలను ప్రదర్శించారు. ఇదే క్రమంలో సమాంతరంగా జరుగుతున్న పోస్టర్ సెషన్‌కు డాక్టర్ ప్రదీప్ నయన్, డాక్టర్ రష్మి అతుల్ జోషి, డాక్టర్ కనక్ సోని మరియు డాక్టర్ రామకాంత్ మార్డే అధ్యక్షత వహించారు. ప్రారంభ సెషన్‌లో పతంజలి విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పరమ పూజ్య స్వామి రామ్‌దేవ్ జీ మహారాజ్, వైస్ ఛాన్సలర్ పరమ పూజ్య ఆచార్య బాలకృష్ణ మహారాజ్ ముఖ్య అతిథులను పూలమాలలు వేసి, అంగవస్త్రం, గంగాజలి సమర్పించి స్వాగతించారు. ఆ తర్వాత ముఖ్య అతిథులు దీపాలు వెలిగించడం, పతంజలి విశ్వవిద్యాలయానికి చెందిన చంద్రమోహన్, అతని బృందం కుల్ గీత్, ధన్వంతరి వందన ప్రదర్శనతో సమావేశం ప్రారంభమైంది. తర్వాత పతంజలి పరిశోధనా సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ అనురాగ్ జీ స్వాగత ప్రసంగం చేశారు.